మీరంటే గిట్టనివాళ్ళు చేసిన కుట్ర ఇ . ఇకనుంచైనా జాగ్రత్తగా ఉండండి" ఎవరికి తోచినట వారు విమర్శిస్తుంటే సిగ్గుతో తలెత్తుకోలేకపోయాడు ్నిపాల్.

"మీమాటలు నమ్మి మోసపోయ ు. మా అమ్మాయిలు ఎంత ఏడుస్తున్నా విన ండా కటింగ్ చేయించాం. మీకు మీ చదువులకు నవ స్కారం. టీసీలు ఇప్పించండి. మా అమ్మాయిలను వేరే ట చదివించుకుంటాం" ఇలా అమ్మాయిల తల్లిదండ్ర ు మూకుమ్మడిగా విద్యాలయంపై దాడిచేశారు. ఇటు ంటి తప్పు ఇక ముందు రగదని అందర్నీ శాంతపరిచేసరికి తల(ప్రాణం తోకకొచ్చిన ్లయింది యాజమాన్యానికి.

స్కాల ిషిప్ వస్తుందంటే అందరూ ఆశపడ్డారు. ఇప్పుడేమ తమ తప్పులేనట్లుగా కాలేజీవారే దోషులన్నట్లుగా మ ట్లాడారు పేరెంట్స్. ఈ సంఘటనతో శాంతి విద్యానిల ానికి నష్టం జరిగిందో లేదో కానీ మిగిలిన విద్యాసం లకు ఒనగూడిన లాభమేమీలేదు. విద్యాలయానికు ు మంచిపేరును కొంతవరకూ తగ్గించగలిగారు. ు ాజమాన్యాన్ని మనస్తాపానికి గురిచేశారు. అంతేకాని ఇతరులు దీనివల్ల సాధించిందేమీ లేదు.

తమకు ఏ లాభం రాకపోయినా ఫర్వాలేదు. కాని ఇతరులు బాధపడాలి. వారు కష్టపడుతుంటే సానుభూతిని తెలుపుతూ తాము ఆనందించాలి. ఇదే మానవుల లోని రాక్షసానందం. ఇలాంటివారు తామేమి సాధించాలనుకుంటారో వారికే తెలియదు.

**- టి.రామాంజనేయులు**
**(హాలహర్వి)**

# జ్ఞానోదయం

"లక్ష్మీ! కాఫీ రెడీయేనా? ఆఫీస్కు ైం అవుతోంది ఫైల్ ఎక్కడ పెట్టానో గుర్తుందా?" అం ూ అరుస్తున్న భర్త కేకలు ప్రస్తుతం లక్ష్మికి చికాకు కల్గి ిడం లేదు.

"అమ్మా! నా సాక్స్ ఎందుకు ఉ ంలేదు?" అని చిందులు వేసే కొడుకు, బాక్స్లో ఇడ్లీ ిడితే "నేను తినను పో" అంటూ మారాం చేసే కూత ి మాటలు కూడా కోపం తెప్పించడం లేదు లక్ష్మికి.

"వస్తున్నానండీ" అంటూ చిరున ్వుతో భర్తకి ఫైల్ అందించి

"వేరే సాక్స్ వేసుకో నాన్నా" అ కొడుకుకి అందించి పాపని బుజ్జగించి స్కూల్కి పంపుతున్న లక్ష్మిని ఆశ్చర్యంగా చూస్తూ ఆఫీసుకు ళ్లాడు లక్ష్మి భర్త.

ఆయన ఆశ్చర్యపు చూపుల్ని గు ర్తుచేసుకుని నవ్వుకుంటున్న లక్ష్మికి రెండురోజుల క్రి ంటి సంగతి గుర్తుకొచ్చింది. ఇలాగే ఆ రోజూ భర్తని పి లని తారాస్థాయిలో విసుక్కుంటూ పనిచేస ంటుంటే "లక్ష్మీ"అంటూ భర్త కేక వినిపించింది.

"అబ్బబ్బా! ఛస్తున్నాను మీకూ మీ పి లకీ చేయలేక. మీకు కావాల్సినవి వండిపెట్టడ ా, మీకు ప్రతీదీ అందించడంతోనే నా జీవితం గ ిపోతోంది. ఒక సరదాలేదు. ఒక సంతోషం లేదు" అ ంటూ విసుక్కుంటూ వచ్చిన లక్ష్మికి ఇంటిముం ు కారాగి ఉండడం గుమ్మంలో ఒకావిడ నిలబడి ఉ ండడం కన్పించింది.

'ఎవరు?' అనుకుంటూ దగ్గరికెళ్లింది

తీరాచూస్తే తన చిన్ననాటి స్నేహితు ాలు కృష్ణవేణి.

"అబ్బ! ఎన్నాళ్లైంది కాదు కాదు ఎన్నే ళ్ళైంది నిన్ను చూసి. ఏంటో హఠాత్తుగా ఊడిపడ్డావు? ఆనందంలో ఆశ్చర్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతూ ప్రశ్ని ంది.

"ముందర నన్ను లోపలికి రానిస్తావా ేదా?" అనేసరికి హడావిడిగా లోపలికి తీసుకొచ్చి సోఫా లో కూర్చోబెట్టి "కాఫీ తెస్తానుండు" అంటూ నిమిషంలో ాఫీ తీసుకొచ్చి ఇచ్చింది.

ప్రశాంతంగా కూర్చుని చిన్ననాటి స్నేహి తురాలి వంక పరిశీలనగా చూసింది. మెళ్ళో గొలుసు, చేతులకి నాలుగేసి గాజు సింపుల్గానే ఉన్నా రీవిగా, దర్పంగా కన్పిస్తున్న ఆమె ని చూస్తుంటే మనసులో ఎక్కడో కలుక్కుమనిపించి చిన్నప్పటినుంచీ ఇద్దరూ కలిసి చదువుకున్నారు. ఎ సెట్లో సీటురాక బిఎస్సీలో చేరింది. తను మాత్రం ంగ్టర్మ్ కోచింగ్ తీసుకుని ఎంబిబియస్లో చేరింది. త ు మాత్రం డిగ్రీ చేసి బిఈడీ చేసి పెళ్ళిచేసుకుని ఇద్ద పిల్లల తల్లి అయింది. కాన్పుకని పుట్టింటికి



వెళ్లినప్పుడు కృష్ణవేణి సంగతులు తెలుస్తుండేవి.

గైనకా జీలో మంచి పేరు తెచ్చుకున్నదని, హైదరాబాద్లో ప్రా స్ బాగా ఉందని, డబ్బులు దండిగా సంపాదిస్తోందని. వన్నీ గుర్తొచ్చి నిట్టూర్చుతూ "ఏంటే సంగతులు! ఈ ారెందుకు వచ్చావు?" అని అడిగింది లక్ష్మి.

"ఏం ే నే! ఈ ఊళ్ళో మెడికల్ కాన్ఫరెన్స్కి పిలిచారు. మొన్న మ ఊరు వెళ్ళినప్పుడు అమ్మావాళ్ళ దగ్గర నీ అడ్రస్ తీస కున్నాను. ఎలాగూ మీటింగ్ సాయంత్రం కదా! ఈ లో ల నీతో కాసేపు మాట్లాడుకుందాం" అని అంటూ-

"ఆ! నీ సంసారం సంగతులేంటి?" అని అడిగింది కృష్ణవేణి.

"మా దగ్గరేం విశేషాలుంటాయి తల్లీ. భర్తగారికి, పిల్లలకి సేవలు చేయడం, జీతం భత్యం లేని నౌకరీ. గుర్తింపులేని చాకిరీ. అదిసరే గానీ, మంచి డాక్టరుగా పేరు తెచ్చుకున్నావు కదా. అందరూ గౌరవిస్తారు. స్వతంత్రంగా, హాయిగా ఇష్టం వచ్చినట్లు ఉంటావు. ప్రతి చిన్న దానికి భయపడకుండా సంతోషంగా ఉన్నావు కదా!"అంది.

దానికి కృష్ణవేణి దీర్ఘంగా నిట్టూర్చుతూ "ఏం సంతోషమే! ఒక్క క్షణం విశ్రాంతి అంటూ ఉండదు. అర్ధరాత్రి దాకా రోగులతో, రోగాల్తో విసిగి విసిగి వస్తాను కదా! వచ్చావా? అంటూ పలకరించే దిక్కు ఉండదు. ఎవరైనా నా కోసం ఎదురుచూసేవాళ్ళు ఉంటే బాగుండుననిపిస్తుంది. లంకంత ఇంట్లో నేను, వంగి వంగి దణ్ణాలు పెట్టే పనివాళ్ళు తప్ప 'నా' అనుకునే మనిషంటూ లేడు కదా! నువ్వే ఎంతో హాయిగా ఉన్నావు లక్ష్మీ! ఎంతో ప్రేమగా చూసుకునే భర్త, అమ్మా అమ్మా అంటూ కొంగు పట్టుకుని తిరిగే పిల్లలు, కొంచెం నలతగా ఉన్నా మేము అంటూ పరిగెత్తుకు వచ్చే అత్తామామలు, ఆడపడుచుల మధ్య ఎంతో ప్రశాంతంగా గడిచిపోతోంది నీకు. నేను చూడు ఇరవైనాలుగ్గంటలూ యంత్రంలా హాస్పిటల్ చుట్టూ తిరగడం ఒంటరిగా అన్నీ చేసుకోవడం. మంచి డాక్టర్ అన్న పేరు తప్ప నాకంటూ నేనేమీ సంపాదించుకోలేకపోయాను. ప్చ్" అంటూ నిట్టూర్చింది.

సాయంత్రం దాకా స్నేహితురాలి సొద అంతా విన్నాక లక్ష్మికి ఒక్కసారిగా జ్ఞానోదయం అయినట్లనిపించింది. 'ఇన్నాళ్ళూ తను బాగా చదువుకోలేక పోయానని, ఉద్యోగం చేయలేక పోతున్నానని, తల్లిదండ్రులు తనకు త్వరగా పెళ్ళిచేసేసి తన స్వేచ్ఛనంతా అణగదొక్కారనే దుగ్ధ ఉండేది. అందుకే ప్రతి నిముషం భర్తనీ, పిల్లలనీ విసుక్కుంటూ ఉండేది. ఇప్పుడేమో తన స్నేహితురాలు మాత్రం స్వతంత్రంగా ఉంటూ కూడా భర్త, పిల్లలూ లేని జీవితం నిస్సారమని బాధపడుతోంది. అంటే ఉన్నదాంట్లో తృప్తిపడలేక పోవడమే ఒక శాపం. ఇంకెప్పుడూ ఇతరులతో పోల్చుకోకూడదు. అసంతృప్తికి, విసుగుకి చోటివ్వకూడదు' అని ఒట్టు పెట్టుకున్నాక మనసు తేలికైంది లక్ష్మికి.

**- బి.యామిని (గుంటూరు)**